**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ("RBI") నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వీల్స్ఈఎంఐ ప్రైవేట్ లిమిటెడ్ [కంపెనీ] ద్వారా ప్రత్యేక ప్రస్తావన ఖాతా ("SMA") లేదా నాన్-పర్ఫామింగ్ అసెట్ ("NPA")గా లోన్ ఖాతా వర్గీకరణ**

రుణగ్రహీత తాను తీసుకున్న రుణానికి సంబంధించి అసలు మొత్తం మరియు/లేదా వడ్డీ చెల్లించకుండా ఉన్న కాలాన్ని బట్టి రుణ ఖాతాను ప్రత్యేక ప్రస్తావన ఖాతాల **("SMA")**/నాన్- పర్ఫామింగ్ అసెట్ **("NPA")** వర్గీకరణ చేయడం జరుగుతుంది. ఈ విషయంలో గుర్తుంచుకోవాల్సిన అంశమేంటంటే రుణానికి సంబంధించి అంగీకరించిన నిర్ధారిత తేదీ నాటికి చెల్లించాల్సిన మొత్తం చెల్లించకుండా ఉంటే దాన్ని బకాయిగా పరిగణించడం జరుగుతుంది.

రుణం నియమ నిబంధనల ప్రకారం అసలు మొత్తం మరియు/లేదా వడ్డీ భాగం మరియు/ లేదా ఏదైనా వర్తించే బకాయిలను పేర్కొన్న గడువు తేదీలోపు లేదా రుణ ఒప్పందం ప్రకారం తెలియజేసిన తేదీ నాటికి పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లించడంలో విఫలమైనట్టయితే, అట్టి బకాయిపడిన రుణమొత్తం సహా కంపెనీ నుంచి రుణగ్రహీత తీసుకున్న ఇతర అన్ని రుణాలు/రుణసదుపాయలను RBI నిబంధనల ప్రకారం దిగువ ఇచ్చిన పట్టికలో సూచించిన విధంగా SMA లేదా NPAగా వర్గీకరించడం జరుగుతుంది:

| గడువు ముగిసిన కాలం | వర్గీకరణ |
|---|---|
| 30 రోజుల వరకు | SMA-0 |
| 30 రోజుల కంటే ఎక్కువ, 60 రోజుల లోపు | SMA-1 |
| 60 రోజుల కంటే ఎక్కువ, 90 రోజుల లోపు | SMA-2 |
| 90 రోజుల కంటే ఎక్కువ | NPA* |

*** NPAలుగా వర్గీకరించిన ఖాతాల అప్‌గ్రేడేషన్-** ఒకసారి NPAగా వర్గీకరించిన రుణ ఖాతాలకు సంబంధించి బకాయి పడిన అసలు మొత్తం, వడ్డీ, ఏవైన ఇతర బకాయిలను రుణగ్రహీత చెల్లించిన తర్వాత మాత్రమే వాటిని ప్రామాణికంగా అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుంది.

**రుణగ్రహీతలను ఖాతాను SMA/NPAగా ఎలా వర్గీకరిస్తారన్నది సులభంగా అర్థం చేసుకోవడానికి ఉదాహరణ** (ఇందులో పేర్కొన్న అన్ని తేదీలు ఉదాహరణ కోసం ఉద్దేశించినవి మాత్రమే)- రుణ ఖాతా తిరిగి చెల్లించడానికి గడువు తేదీ ఏప్రిల్ 08, 202X అయితే మరియు ఆ రోజుకు ముందు కంపెనీకి చెల్లింపు అందకపోతే -ఎండ్ ప్రాసెస్ అమలు చేయబడుతుంది, ఆపై సూచిక SMA/NPA వర్గీకరణ క్రింది విధంగా ఉంటుంది:

| *అసలు/వడ్డీ/ ఏదైనా ఇతర మొత్తానికి గడువు దాటిన సమయం* | *SMA/ NPA వర్గీకరణ శ్రేణి* | *SMA/ NPA వర్గీకరణ తేదీ#* |
|---|---|---|
| *30 రోజుల వరకు* | SMA-0 | *ఏప్రిల్ 08, 202X* |
| *30 రోజుల కంటే ఎక్కువ, 60 రోజుల లోపు* | SMA-1 | *మే 08, 202X* |
| *60 రోజుల కంటే ఎక్కువ, 90 రోజులలోపు* | SMA-2 | *జూన్ 07, 202X* |
| *90 రోజులకు పైగా* | NPA | *జూలై 07, 202X* |

*# ఆ లోన్ ఖాతాకు సంబంధించిన క్యాలెండర్ తేదీ ముగింపు సమయంలో SMA/ NPA వర్గీకరణ స్థితిని ప్రతిబింబిస్తుంది.*

*రుణ ఖాతా గడువు తేదీ ఏప్రిల్ 08, 202X అయి ఉండి, ఆ తేదీన లేదా ఆ లోపు కంపెనీకి చెల్లించాల్సిన పూర్తి బకాయిలు చెల్లించనట్టు అయితే, గడువు ముగిసే తేదీ ఏప్రిల్ 08, 202X. ఈ ఖాతాను **SMA-0గా ట్యాగ్ చేయడం** జరుగుతుంది.*

*అప్పటికీ కూడా రుణ ఖాతా బకాయి చెల్లించకపోతే ఆ ఖాతాను మే 08, 202Xన SMA-1గా ట్యాగ్ చేయడం జరుగుతుంది. అంటే 30 రోజుల పూర్తయ్యేంత బకాయిలు చెల్లించనట్టుగా పరిగణనించడం జరుగుతుంది. దీని ప్రకారం, ఆ ఖాతాను తేదీ మే 08, 202X నుంచి SMA-1 వర్గీకరించడం జరుగుతుంది.*

*రుణ ఖాతా గడువు తీరకుండానే కొనసాగితే, అది జూన్ 07, 202Xన **SMA-2గా ట్యాగ్ చేయబడుతుంది**, అంటే 60 రోజుల గడువు ముగిసిన తర్వాత. దీని ప్రకారం, ఆ ఖాతాకు SMA-2 వర్గీకరణ తేదీ జూన్ 07, 202X.*

*అదేవిధంగా, లోన్ ఖాతాలో బకాయిలు చెల్లించకుండా గడువు అలాగే కొనసాగితే, జూలై 07, 202X చివరి రోజున అది **NPA**గా వర్గీకరించడం జరుగుతుంది.*

**స్వీకరించాను, చదివి అర్థం చేసుకున్నాను**